క్లుప్తంగా

మంగళ గౌరీ దేవి వ్రతం



పూజల్లో పాల్గొన్న మహిళలు

సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషి మాత ఆలయంలో శ్రావణమాసం చివరి మంగళవారం సందర్భంగా మంగళ గౌరీ దేవి వ్రతాన్ని ఆలయ అర్చకుడు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ గౌరీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీసంతోషి మాత ఆలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, దేవాలయ అర్చకుడు అశోక్ మిశ్రా, భక్తులు పాల్గొన్నారు.

ఆలయానికి ఏసీ బహూకరణ



ఏసీని బహూకరిస్తున్న నిర్వాన్ ఇండస్ట్రీ సబ్బుల కపెనీ నిర్వాహకులు

సూర్యాపేట : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో గల శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయానికి సూర్యాపేటకు చెందిన నిర్వాన్ ఇండస్ట్రీ సబ్బుల కంపెనీ నిర్వాహకుడు వైఎల్ఎన్ గౌడ్ మంగళవారం ఏసీని బహూకరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, అర్చకులు దరూరి రామానుజచార్యులు, దరూరి శ్రీధరాచార్యులు, మాజీ కౌన్సిలర్లు కక్కిరేని శ్రీనివాస్, గండు రమేష్, బాలుగౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సామర్థ్య పరీక్ష



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

తిరుమలగిరి : తెలుగు, ఇంగ్లిష్ భాషలలో చదవడం, రాయడంతోపాటు గణితంలో చతుర్విధ ప్రక్రియల్లో తిరుమలగిరి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పట్టు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు దామర శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్, గణితాలలో సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య, యాదగిరి, ఎల్లయ్య, జానయ్య పాల్గొన్నారు.

నానో యూరియాపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

నూతనకల్ : నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించి, వినియోగాన్ని పెంచాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ఎరువుల వాడకంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. భూసార పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ నానో యూరియాను వాడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, వ్యవసాయ అధికారి మురళీబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, గుగులోతు కృష్ణానాయక్, సీఈఓ సమ్మెట వెంకన్న పాల్గొన్నారు.

బీపీఎంకు సన్మానం



బీపీఎంను సన్మానిస్తున్న సిబ్బంది

నాగారం : నాగారం సబ్ పోస్టాఫీస్ పరిధిలోని పర్సాయపల్లి బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గుండు రమేష్‌కు హైదరాబాద్‌లోని రైల్వే మెయిల్ సర్వీస్ (ఆర్ఎంఎస్)లో మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్)గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా మంగళవారం నాగారం సబ్ పోస్టాఫీస్‌లో గుండు రమేష్‌ను పోస్టల్ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ దేవదాసు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు షేక్ జలాల్, గౌస్, యాకూబ్‌అలీ, నర్సయ్య, సుమన్, కిషోర్, వంశీ, లింగమల్లు, వివిధ గ్రామాల బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చూడాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

భానుపురి : వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో డీఆర్‌డీఓ వి.వి.అప్పారావుతో కలిసి జిల్లాలోని ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, ఈజీఎస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం, హార్టికల్చర్, సోలార్ రూఫ్‌టాప్, స్కూల్ టాయిలెట్స్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు, కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఖాళీ స్థలాల్లో హరితహారంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, పంచాయతీరాజ్, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్

ప్రతి విద్యార్థికి వైద్యపరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బేటీ బచావో బేటి పడావో పథకంలో భాగంగా కిషోర బాలికల విద్య, మానసికస్థితి, ఆరోగ్యం, పోషణ, కేజీబీవీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, వెల్ఫేర్ హాస్టళ్లకు సంబంధించి మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి పాఠశాలలో ప్రతివారంలో ఒకరోజు ఒక శాఖ అధికారితో అవగాహన కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. భద్రత, సైబర్ సెక్యూరిటీ, వ్యక్తిగత పరిశుభ్రత, కెరియర్ గైడెన్స్, పిల్లలకు సంబంధించిన చట్టాలు, పథకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీసీడీపీఓ పుల్లమ్మ, సీడీపీఓ కిరణ్ మై, మహిళా శిశు సంక్షేమ అధికారులు రవి, చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

‘లోక్‌మత్ గ్లోబల్ ఎకనామిక్ కన్వెన్షన్’కు ఎంపిక



ప్రముఖులు, సంఘ సేవకులతో సునందా సతీష్ గడాలే

హైదరాబాద్ : ఈ నెల 18న లండన్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక ‘లోక్‌మత్ గ్లోబల్ ఎకనామిక్ కన్వెన్షన్’లో పాల్గొన్న ప్రముఖ సంఘసేవకురాలు సునందా సతీష్ గడాలేను పూణేలోని స్థానికులతోపాటు పలువురు అభినందించారు. పూణే నివాసి అయిన ఆమె ‘శ్రీ జగదాంబ మహిళా రెడీమేడ్ డ్రెసెస్’ ద్వారా అనేకమంది మహిళలకు, వికలాంగులకు ఉపాధి కల్పిస్తూ వారి సాధికారితకు తోడ్పాటు అందించింది. ఆమె అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ కన్వెన్షన్‌కు ఎంపికయ్యారు. షోలాపూర్‌లో నెలకొల్పిన తన ఫ్యాక్టరీలో ఉత్పాదనల ద్వారా పూణే, షోలాపూర్ నివాసులైన అనేక మంది మహిళలతోపాటు వికలాంగులకు ఉపాధి కల్పిస్తూ అండగా నిలుస్తున్నారు. ఆమె సేవలకు తగిన గుర్తింపు లభించడంపై పలువురు హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ నెల 18న లండన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘసేవకులతో పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

- ఎమ్మెల్యే మందుల సామేల్



ఇళ్ల పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందని, లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. మంగళవారం మండలంలోని తొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తోందని తెలిపారు. గత పదేళ్లలో ఏ ఒక్కరికి ఇల్లు అందలేదని అన్నారు. లబ్ధిదారులు ఇళ్ల విషయంలో దళారులను నమ్మవద్దని హెచ్చరించారు.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే..

తొండ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న లోతట్టు ప్రాంతాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీఓ లాజర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు నరేష్, వీరేష్ పాల్గొన్నారు.

రహదారి తెగి.. రాకపోకలు నిలిచి..

- వరద ఉధృతికి సంగెం – వెంకెపల్లి మధ్య ధ్వంసమైన రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు



సంగెం - వెంకెపల్లి గ్రామాల మధ్య రోడ్డు తెగి ప్రవహిస్తున్న నీరు



సంగెం వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి

తుంగతుర్తి : భారీ వర్షాలు కురవడంతో సంగెం గ్రామానికి రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. సంగెం చెరువు అలుగుపోయడంతో సంగెం నుంచి వెంకెపల్లి మీదుగా నూతనకల్‌కు వెళ్లడానికి రోడ్డు పూర్తిగా తెగిపోయి నీరు ప్రవహిస్తుండడంతో గ్రామ ప్రజలు బయటికి వెళ్లే పరిస్థితి లేకుండాపోయింది. అలాగే వెలుగుపల్లి రుద్రమ చెరువు అలుగుపోయడంతో సంగెం నుంచి తిమ్మాపురం వెళ్లే రోడ్డులో సంగెం వద్ద వాగు ఉధృతికి రోడ్డు తెగిపోయి రాకపోకలు బంద్ అయ్యాయి. సంగెం రైతులు పంట పొలాల వద్దకు చేరుకోవాలంటే తుంగతుర్తి మీదుగా వెలుగుపల్లి, కేశవపురం గ్రామాల నుంచి వెళ్లాల్సి వస్తోంది. సుమారుగా 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి తమ పంట పొలాలకు చేరుకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. అలాగే వెంకేపల్లి వైపు ఉన్న పంట పొలాల రైతులు అన్నారం, మద్దిరాల, నూతనకల్ నుంచి వెంకెపల్లి వరకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో సుమారుగా 30 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోంది. గొర్రెలకాపరులు తమ గొర్రెలను వ్యవసాయ భూముల వద్దే ఉంచాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు. రోడ్డు కాంట్రాక్టర్ ఒకవైపు బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయిన తర్వాత మరో పక్క నిర్మాణం చేపడితే బాగుండేదని ప్రజలు అంటున్నారు. సంగెం - వెంకెపల్లి మధ్య ఉన్న అలుగు వద్ద ఘూతు తీయకపోతే నీటి ఉధృతి అంత ఉండేది కాదని, రోడ్డు తెగిన వద్ద మోరీలు వేసినట్లయితే రాకపోకలు కొనసాగేవని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంగెం బ్రిడ్జి నిర్మాణ పనులు 8 నెలలైనా పూర్తి కాకపోవడంతో పైనుంచి వచ్చే వరద ఉధృతికి రోడ్డు తెగిపోయిందని, దీంతో సంగెం నుంచి కోడూరు వైపు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా తాత్కాలిక ఏర్పాట్లు చేసి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

పది రోజులుగా విద్యార్థులకూ ఇబ్బందులు..

సంగెం, వెంకెపల్లి మధ్య ఉన్న అలుగు ఉధృతంగా ప్రవహించడంతో రోడ్డు పూర్తిగా తెగిపోయి వెంకెపల్లి, నూతనకల్ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు 10 రోజుల నుంచి పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. తమకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. అలాగే సంగెం సబ్ సెంటర్‌కు వచ్చే వైద్యసిబ్బంది రోడ్డు మార్గం లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యసిబ్బంది సూచిస్తున్నారు.

రాకపోకలు నిలిచిపోయాయి



భారీ వర్షాల కారణంగా వరద ఉధృతికి రోడ్డు తెగిపోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో పొలం వద్దకు వెళ్లడానికి తుంగతుర్తి, వెలుగుపల్లి ,కేశవపురం గ్రామాల మీదుగా సుమారుగా 30 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. – దుబ్బాక యాదగిరి, రైతు

తాత్కాలిక ఏర్పాట్లు చేయాలి



మండలంలో కురిసిన భారీ వర్షాలకు వరద ఉధృతంగా ప్రవహించడంతో సంగెం–వెంకెపల్లి గ్రామాల మధ్య, సంగెం–కోడూరు మధ్య ఉన్న రోడ్లు తెగిపోవడంతో వ్యవసాయ భూముల వద్దకు వెళ్లడానికి అవస్థలు పడాల్సివస్తోంది. అధికారులు తాత్కాలిక ఏర్పాట్లు చేసి రాకపోకల సౌకర్యం కల్పించాలి. – మల్యాల రాములు, సంగెం

గ్రామాలకు అత్యవసర నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న కొత్తపల్లి శివకుమార్

సూర్యాపేటఅర్బన్ : గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు అత్యవసర నిధులు కేటాయించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్ వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకుడు పేర్ల నాగయ్య, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు గొడ్డలి నరసయ్య, పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్‌కే గులాంబాయ్, సూరం రేణుక, పుప్పాల అంజయ్య, ఉత్తరాది మోహన్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం

చివ్వెంల : మండల పరిధిలోని వల్లభాపురం గ్రామానికి చెందిన నాశనబోయిన వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి మంగళవారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ పర్వతం తిరుపతయ్య రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సింగారపు కోటయ్య, కుంబం లింగయ్య, నాశనబోయిన భూషయ్య, మల్లెబోయిన నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



తిరుమలగిరిలో లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు



మద్దిరాలలో నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

సూర్యాపేట : సూర్యాపేట పట్టణ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినతోవ్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాసరబాద రోడ్డులోని అపూర్వ బధిరుల పాఠశాలలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కూకుంట్ల శంకర్, కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, కొచ్చర్ల రవి, ఆర్ఆర్ ల్యాబ్ శేఖర్, సాయి రెడ్డి, మల్లికార్జున్, సిద్ది శ్రీకాంత్, మిక్సింగ్ నజీర్, మిక్సింగ్ ఓంకార్, దుర్గ, మధు, మీడియా మధు, మిక్సింగ్ పాషా, మిక్సింగ్ ఓంకార్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని తిరుమలగిరి మండల ఫొటోగ్రాఫర్లు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంగూరి యాదగిరి, సుంకరి సుధీర్, రమేష్, సాయి, భాస్కర్, కిష్టునాయక్, శంకర్, ప్రవీణ్, శ్రీను, గంగాధర్, పరశురామ్, వెంకట్ పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మల్లేష్‌గౌడ్ ఫొటోగ్రఫీ జెండాను ఆవిష్కరించారు. ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు సంతోష్, నారాయణ, నరేష్, వెంకన్న, లోకేష్, శేఖర్, ఆనంద్, రవి, ప్రభాకర్, శివ కృష్ణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన రోడ్డు మరమ్మతు చేపట్టాలి



దెబ్బతిన్న రోడ్డు వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

ఆత్మకూరు (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్‌లో దండు మైసమ్మ ఆలయం వద్ద వర్షాలకు ధ్వంసమైన రోడ్డును తక్షణమే మరమ్మతు చేయించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధ్వంసమైన రోడ్డు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాలు, వరదలతో కల్వర్టు పైనుంచి వరద వెళ్లి రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కల్వర్టు సమీపంలో రోడ్డు ఆక్రమణకు గురి కావడంతో నీరంతా రోడ్డుపై నుంచి ప్రవహించే పరిస్థితి నెలకొందని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, సహాయ కార్యదర్శి డేసోజు మధు, అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లె వెంకన్న, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు భువనగిరి గిరిబాబు, మర్రి శంకర్ పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



నాగారం : ఫణిగిరిలో గణేష్ ఉత్సవాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ నాగేశ్వర్‌రావు

అర్వపల్లి : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ నాగేశ్వర్‌రావు కోరారు. అర్వపల్లిలోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం వివిధ శాఖల అధికారులు, గణేష్ మండపాల నిర్వహకులతో శాంతిసంఘం సమావేశాన్ని నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని తెలిపారు. నిర్వాహకులు మండపాలకు విద్యుత్ అనుమతి తీసుకోవాలని, మండపాలను రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయవద్దని, నిమజ్జనాలను పగటి వేళల్లో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్, ఎస్ఐ ఈట సైదులు, ఎంపీడీఓ గోపి, విద్యుత్ ఏఈ శ్రీకాంత్, ఏఎస్ఐ రామకోటి, రాములు, మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

నాగారం : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం ఫణిగిరి ఆనంద్ గార్డెన్స్‌లో నాగారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠ నుంచి నిమజ్జనం పూర్తయ్యేంత వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, తహసీల్దార్ హరి కిషోర్ శర్మ, ఎంపీడీఓ మారయ్య, విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్, వివిధ గ్రామాలకు చెందిన వినాయక ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మద్దిరాల : గణేష్ ఉత్సవాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలని సీఐ నర్సింహారావు, ఎస్ఐ వీరన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మధు గార్డెన్స్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నిర్వాహకులు తప్పకుండా అనుమతులు తీసుకోవాలని అన్నారు. డీజేలకు పర్మిషన్ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ రమేష్, పోలీస్ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



ఆత్మకూర్(ఎస్) : ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు



మద్దిరాలలో తనిఖీ చేస్తున్న అధికారులు



తుంగతుర్తిలో పీఏసీఎస్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ

ఆత్మకూర్ (ఎస్) : మండలంలో యూరియాను అధిక ధరకు విక్రయిస్తే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిని దివ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ సభ్యులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, స్టాకును పరిశీలించారు. మండలంలో యూరియా కొరత లేదని తెలిపారు. ఎవరైనా కావాలని అధిక ధరలకు విక్రయించి కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హసీమ్, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఫర్టిలైజర్ షాపులలో యూరియా కొరత లేకుండా చూడాలని తహసీల్దార్ అయేషా పర్వీన్, ఎస్ఐ వీరన్న, వ్యవసాయ అధికారి అనిషారూహి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని గ్రోమోర్‌తోపాటు పలు ఫర్టిలైజర్‌షాపులను తనిఖీ చేశారు. యూరియా నిలువలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా షాపుల యజమానులు పాల్గొన్నారు.


తుంగతుర్తి : ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్, ఫర్టిలైజర్స్, యూరియా దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా యూరియా పంపిణీ చేయాలన్నారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ దయానందం, తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని మన గ్రోమోర్‌తోపాటు ఎరువుల దుకాణాలను మంగళవారం తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్, ఎస్ఐ ఈట సైదులు, ఏఓ గణేషలు తనిఖీ చేశారు. యూరియా కొరత లేకుండా చూడాలని దుకాణ యజమానులను ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. యూరియాను ఎక్కువ ధరలకు అమ్మవద్దని వ్యాపారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మేకల రాములు, సిబ్బంది సునీల్, తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు

తిరుమలగిరి : యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించినా, ఎక్కువ ధరకు అమ్మినా కేసులు నమోదవుతాయని తహసీల్దార్ హరిప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఎరువుల గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియాకు ఎలాంటి లింకులు పెట్టి అమ్మవద్దని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీఓ లాజర్, ఏఈఓ వెంకట్‌రెడ్డి, ఆర్ఐ జార్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా



ఆత్మకూర్(ఎస్): పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్వపల్లి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అర్వపల్లిలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉల్లెందుల సైదులు, జలగం పురుషోత్తం, రాష్ట్ర బాధ్యులు జి.చంద్రారెడ్డి, జి.శంకర్, కె.రమేష్, సైదులు, మధుకర్, జిల్లా బాధ్యులు నాగరాజు, లింగారెడ్డి, మండల బాధ్యులు మంజుల, వెంకటేశ్వర్లు, రమేష్, కోదండ రాంరెడ్డి, ఇందిర, ఉపదేశి, స్వరూప పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు తంగెళ్ల వాసుదేవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నంద్యాల చొదర్ రెడ్డి అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం, మండల రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన ఈ ధర్నాను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్ సింగ్, వివిధ సంఘాల నాయకులు గూడూరు సూర్యప్రకాష్ రావు, వెంకటాచారి, కొల్లు సత్యనారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గోపిరెడ్డి, మాధవరెడ్డి, సురేందర్, అన్నపూర్ణ చారి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సౌకర్యార్థం అధునాతన ప్యాడీ క్లీనర్లు



ప్యాడీ క్లీనర్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ వేణారెడ్డి

భానుపురి : రైతుల సౌకర్యార్థం అధునాతన ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లను ఐకేపీ కేంద్రాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్‌లో రైతులు, అధికారుల సమక్షంలో ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్ల పనితీరును డెమో ద్వారా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అధునాతన ప్యాడీ క్లీనర్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఆయన వెంట డీఎస్ఓ మోహన్ బాబు, డీఎంఓ సంతోష్, మార్కెట్ సెక్రటరీ ఫసియొద్దీన్, యూడీసీ ఖాసిం, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు బోనాల రవీందర్, కక్కిరెని చంద్రశేఖర్, మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.